# <u>వినాయకా నిను వినా బ్రోచుటకు</u>

**స్వరకర్త:** శ్రీ E. V రామకృష్ణ భాగవతార్
**రాగం: హంసధ్వని** (29వ మేళకర్తయైన **ధీర శంకరాభరణ** జన్యం)
**తాళం:** ఆది తాళం **క్రియలు:** 8

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| **ఆరోహణం:** | స | రి$_2$ | గ$_3$ | ప | ని$_3$ | స̇ |
| **అవరోహణం:** | స̇ | ని$_3$ | ప | గ$_3$ | రి$_2$ | స |

**<u>పల్లవి:</u>**
వినాయకా నిను వినా బ్రోచుటకు |
వేరెవరురా?? విఘ్న రాజ ||

**<u>అనుపల్లవి:</u>**
అనాధ రక్షక నీవే గాదా |
ఆదరించి నను బ్రోవరాదా ||
|| వినాయకా ||

**<u>చరణం:</u>**
సరసీరుహారుణ యుగ చరణ |
సతతము శ్రిత జన సంకట హరణ ||
పరమ కృపాసాగర వర సుగుణ |
పాలితజన గోపాలదాసనుత ||
|| వినాయకా ||